# ఎక్కడున్నా క్షేమంగా ఉండాలని....

కథ


ఒంటరిగా తుంటరిగా తిరుగుతున్న నేను, ప్రేమంటే ఏమిటో తెలియక ఎప్పుడూ కాలేజీలో అల్లరి వేస్తూ లెక్చరర్స్‌ని పాఠాలు చెప్పనివ్వకుండా గొడవ వేస్తూ సాటి విద్యార్థులను డిస్టర్బ్ వేస్తూ ఒక జులాయిలా పేరు పొందాను. మా బ్యాచ్ ఏడుగురు ఫ్రెండ్స్‌లో నేను గ్యాంగ్ లీడర్‌గా ఉండే వాడ్ని. మా వేష్టలు రోజూ ఎందరినో బాధిస్తూ ఉంటాయి. కాలేజీలో అందరినీ ఏడిపిస్తూ, ఒక అమ్మాయిని కూడా కామెంట్ వేశాము. ఆ అమ్మాయి ఏడుస్తూ వెళ్ళిపోయింది. ఆ దృశ్యం నా మదిలో నాటుకుపోయింది. ఎవ్వరినీ లెక్క చెయ్యని నేను ఆ అమ్మాయి కోసం మనసు మార్చుకొని ఆమెకి క్షమాపణ చెప్పాలని నా మనసు పదే పదే ఘోషిస్తుండేది.

కొన్ని రోజుల తరువాత ఆమె స్వయంగా నా దగ్గరకి వచ్చి, తన మనసులో మాట చాతో చెప్పింది. నన్ను నా జీవితానికి వెలుగు నిచ్చింది శాంతి. అప్పటి నుంచీ మొదలైన మా ప్రేమకు అడ్డుగా నిలచినాడు వాళ్ళ అన్నయ్య. గులాబీ పువ్వుని తాకేందుకు వెళ్ళిన వేలికి ముళ్ళ కంచగా నిలిచాడు విలన్ అనే వాళ్ళన్నయ్య. ఎన్నో సార్లు వార్నింగ్ ఇచ్చాడు. కానీ వాటిని నేను లెక్క చెయ్యలేదు.

ఒక రోజు రాత్రి సినిమా నుండి ఒంటరిగా వస్తుంటే నన్ను కొట్టడాన్కి చైనులతో, బ్యాటులతో ఉన్నారు. వాళ్ళు నలుగురు— నేను ఒక్కడ్ని. ఏమీ చెయ్యలేక రైల్వే ట్రాక్ మీద పరుగెత్తి పరుగెత్తి ఎలాగోలా తప్పించుకున్నాను. ఈ సంగతి తెలిపి నా శాంతి, ఇంకొక సారి నాకు ఏమైనా జరిగితే నాతో ఎటైనా వెళ్ళిపోతానని వాళ్ళింట్లో బెదిరించడంతో, వాళ్ళు ఏమీ చెయ్యలేని పరిస్థితులలో ఆమెని చాలా కట్టుదిట్టం వేసారు. ఇంట్లో ఎంతో ముద్దుగా చూసే నా శాంతిని ఒక బానిసలా చూడటం మొదలు పెట్టారు.

అది చూసి నా గుండె కోత ఎవరితో చెప్పుకో లేక, నాలో నేను కుమిలి పోయేవాడ్ని. నా కంటిలో కన్నీరే కరువైంది. నా మంచి నా శాంతికి మూడు రోజులు తిండి నిద్ర లేవు. గదిలో పెట్టి తాళం వేసారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండే నా శాంతి కంటిలో నీరు మాత్రమే కనిపిస్తోంది నాకు. రోజు రోజుకు బెంగ, దిగులుతో సరిగ్గా తిండి తినక, మంచం మీద లేవలేని పరిస్థితిలో వున్నా కూడా నా శాంతిని చూడాలనుకున్నాను. నన్ను చూసి మా అమ్మ కుమిలి కుమిలి ఏడ్చింది.

మా విషయం తెలిసిన వాళ్ళన్నయ్య మా ఫ్రెండ్స్‌లో ఒకడ్ని చాలా దెబ్బలు కొట్టించాడు. ఆమెని మా ఊర్లో ఉంచకుండా దూరంగా మరొక ఊర్లో ఉంచారు. ఇప్పుడు నా శాంతి నాకు అందనంత దూరంలో ఉంది. ఇప్పుడు ఒక ధనవంతుడైన భర్తకి ఒక గొప్ప భార్యగా మిగిలింది. నన్ను ఒంటరిగా వేసి, ఆమె నవ్వుతూ నాకు టాటా కూడా చెప్పకుండా— ఆమె తన భర్తతో రైలెక్కుతూ, వచ్చే జన్మలో కూడా నీ అదృష్టాన్ని పరీక్షించుకో అన్నట్లు నన్ను చూస్తూ ఉన్నప్పుడు— రైలు మమ్మల్ని విడదీయడాన్కి అన్నట్టు కదిలింది.



ఆమె దూరం వెళ్ళే కొద్దీ నా కంట్లో నీరు ఆ దుఃఖాన్ని ఆపుకోలేక పోయాను. ఆ కన్నీళ్ళకి రైలు సరిగ్గా కనబడలేదు. నాకు అందని ఆ రైలుతో పరుగెత్తాలనుకున్నాను. అందుకోవాలని పరుగెత్తి పరుగెత్తి పడి పోయాను.

ఆ క్షణం అనిపించింది. ప్రేమంటే ఒక నటనని నా కంటూ ఎవరూ లేరని. ఇప్పుడు నా శాంతి నన్ను మరచి నన్ను వదలి ఉంటుంది. ఎంతో సంతోషంగా— నాకు మిగిల్చింది చివరకి కన్నీళ్ళు! నాకు ఒక పిచ్చి కోరికగా మిగిలింది. అది ఏమంటే— ఆమెని ఒకసారి నా చివరి క్షణాలలో చూడాలని.

ఒక వేళ ఆమె నన్ను చూడక పోయినా, ఆమె ఎక్కడ ఉన్నా ఏ ఊర్లో ఉన్నా నూరేళ్ళు సంతోషంగా ఉండాలని నా మనసారా కోరుకుంటున్నాను. నాలో దాగి ఉన్న, నా భగ్నప్రేమ కథని చెప్పుకున్నందుకు అవకాశ మిచ్చిన మయూరికి నా యొక్క అభివంద నలు తెలుపుతూ కన్నీటితో ముగిస్తున్నాను.

ఇట్లు
ప్రేమ మిగిల్చిన ప్రేమికుడు
— ఎస్.భాస్కర్